వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 03 ఆగస్టు 2023

# మన రాష్ట్రంలో పత్రిక స్వేచ్ఛ ఎక్కువ

## సి.ఆర్. మీడియా అకాడమి ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు



కడప, ఆగస్టు 2 ప్రభాతవార్త :

ఇతర రాష్ట్రాతో పోలిస్తే మన రాష్ట్రంలో పత్రిక స్వేచ్ఛ ఎక్కువేనని సి.ఆర్. మీడియా అకాడమి అధ్యక్షులు కొమ్మినేని శ్రీనివాస రావు పేర్కొన్నారు. రాయలసీమ జిల్లాల పర్యటనలో భాగంగా బుధవారం మీడియాతో మట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డిని ఒక వర్గం మీడియా దారుణమైన భాషను ఉపయోగిస్తున్నాయన్నారు. ఇది సమర్థనీయం కాదన్నారు. ప్రభుత్వ తప్పు,ఒప్పులను సమంగా నిజాలను మాత్రమే ప్రజలకు తెలపాలని ఆయన హితవు పలికారు, ప్రతి శనివారం వర్కింగ్ జర్నలిస్టులు, జర్నలిజం డిప్లమో విద్యార్థుల కోసం మీడియా అకాడమి ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో ప్రతిభావంతులైన వారి ద్వారా సామాజి, ఆర్థిక అంశాలపై శిక్షణ ఇస్తున్నామని ఆయన తెలిపారు.

# పౌష్టికాహారం ఇళ్లవద్దకే వెళ్లి ఇవ్వాలి

## జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి



రాజంపేట అర్బన్, ఆగస్టు 2 ప్రభాతవార్త

గర్భవతులకు, బాలింతలకు అంగన్వాడి పౌష్టికాహారాన్ని వారి ఇళ్లవద్దకే వెళ్లి అందజేయాలని జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రాజంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని కరుణాదేవి ఆధ్వర్యంలో గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహార కిట్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ పౌష్టికాహారాన్ని ఇళ్లవద్దకే ఇచ్చినట్లు అయితే వారికి శ్రమ తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజకుమారి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు రాణి శంకరమ్మ, లక్ష్మీకాంతమ్మ, నాగలక్ష్మీ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల్లో చంద్రబాబుకు బ్రహ్మరథం

### రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరు అందిస్తా - రైతులకు పాత భీమా పద్ధతినే అమలు చేస్తా
### కేంద్రం ఇచ్చిన పోలవరాన్ని గోదావరిలో కలిపిన జగన్ - నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యానికి తూట్లు
### యువత ముందు ప్రపంచాన్ని తెస్తా - సుందీకరణలో ప్రభుత్వ సొమ్ము వృదా చేస్తున్న జగన్
### మహిళలను మహాశక్తిగా మారుస్తా - బాబాయ్ హత్య కేసును నీరుగార్చిన అబ్బాయి
### కంరెట్, పెట్రో డీలజ్ ధరలు తగ్గిస్తా...
### పులివెందుల్లో ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు



పులివెందుల, ఆగస్టు 3 ప్రభాతవార్త :

పులివెందుల నియోజకవర్గంలలో ప్రాజెక్టుల పనితీరును పరిశీలించడానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు పులివెందుల నియోజకవర్గం ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గండికోట, పైడిపాలెం ప్రాజెక్టులను పరిశీలించిన అనంతరం పులివెందులకు వచ్చి ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. స్థానిక వెంకటేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో ఏర్పాటు చేసిన సభా స్థలంలో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ రాయలసీమలో ప్రతి ఎకరాకు నీళ్ల అందించే బృహత్తర ప్రణాళికతో సాగునీరు ప్రాజెక్టులను తెస్తానన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చడానికి అడుగులు వేసిన మహానాయకుడు నందమూరి తారకరామారావు అని ఆయన అడుగు జాడల్లో నడుస్తూ రాయలసీమ ప్రాంత బిడ్డగా రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరు అందిస్తానన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయి 4 సంవత్సరాల అయినా సాగు నీరు ఒక ఎకరాకైనా ఇచ్చిందే లేదన్నారు. తేదేపా అధికారంలోకి వస్తే రాయలసీమ ప్రాజెక్టులను నీటితో నింపుతానన్నారు. 2016 పులివెందుల ప్రజల కోరిక మేరకు 2 టిఎంసిల నీరు అందించానని దానితోనే ఈ ప్రాంతంలో పండ్లతోటలు నిలబడ్డాయన్నారు. జగన్ అభివృద్ధి పనుల పేరుతో ప్రభుత్వ సొమ్మును వృదా చేస్తున్నారన్నారు. గండికోటకు నీరు అందించేందుకు 3500 కోట్లు నిధులు మంజూరు చేశాడని కాని ఒక్కపైసా కూడా ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు. పులివెందులలో 8వేలు ఇళ్ల కడుతున్నామని 50 శాతం బిల్లులు కూడా మంజూరు చేశానని చెబుతున్నప్పటికి ఒక్క ఇళ్ళు పూర్తి కాలేదన్నారు. పులివెందులలో 650 కోట్లతో సుందరీకరణ పనులు చేశారని దీని వల్ల రైతులకు, యువతకు ఒరిగేది ఏమి లేదని ఇవే నిధులను తాగు, సాగు నీటికో, పరిశ్రమల స్థాపకు ఉపయోగించి ఉంటే ఫలితము ఉండేదని ఇలా ప్రభుత్వ సొమ్మును వృధా చేయడం ఎంత మేరకు సమంజసమో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. జగన్ సిఎం అయినప్పటిని నుంచి రైతులకు భీమానే రాలేదని ప్రతి ఏడాది లక్షల రూపాయలు నష్టపోతున్నారని కాని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మళ్ళి పాత భీమా పద్దతులను అమలు చేస్తానన్నారు. కేంద్రం రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన వరమైన పోలవరాన్ని సిఎం జగన్ ఈ నాలుగు సంవత్సరాలలో గోదావరిలో కలిపేశారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ మద్యం షాపుల ముసుగులో నాశిరకం మద్యం ప్రజలకు అందిస్తూ వారి ఆరోగ్యాలను దెబ్బతీయంతో పాటు రోజంతా కష్టపడి రాత్రి పడుకునే ముందు ఉపశమనం పొందేందుకు మద్యం తీసుకుంటారన్న బలహీనంగా తీసుకొని రేట్లు పెంచి ఆ సొమ్మును అంతా తాడెపల్లెకు తరలిస్తున్నారన్నారు. అధికారంలో ఉండికూడా బాబాయి హత్య కేసును అబ్బాయి జగన్ నీరుగార్చారన్నారు. ఈ కేసులో ఎన్ని డ్రామాలు జరుగుతున్నాయో పులివెందుల ప్రజలకు తెలుసునని ఇక ఎం.పి. అవినాష్ రెడ్డి ఈ హత్య కేసులో నటిస్తున్న నటన కమలహసన్‌ను మించిపోయారన్నారు. కోడి కత్తి కేసును అడ్డంగా పెట్టుకొని అధికారంలలో వచ్చారని ఒక్క అవకాశమంటూ అధికారంలో వచ్చి ప్రజలపై బాధుడే బాధుడు ప్రజలపై బాధుతున్నాడన్నారు. యువత ముందుకే ప్రపంచాన్ని తెచ్చి వర్క్ ఫ్రం హోం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించి లక్షల ఆధాయం వచ్చేలా చేస్తానన్నారు. వచ్చే 5 సంవత్సరాలలో విద్యుత్ చార్జీలను పెంచనని పెరిగిన చార్జీలను కూడా తగ్గిస్తానన్నారు. అలాగే పెట్రోల్, డీజల్ రేట్లను తగ్గించడంతో పాటు ఎలక్ట్రికల్ వాహనాలను విరివిగా అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రమాణికాలు లేని వ్యక్తి అధికారంలో ఉంటే రాష్ట్రానికే ప్రమాదకరమన్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళను మహా శక్తిగా తయారు చేస్తానన్నారు. తల్లికి వదనం పథకం ద్వారా ఇంటిలో ఉన్న అందరికి రూ.15వేలు అందిస్తానని అలాగే ఆడబిడ్డ నిధి కింద ఇంటిలో ఎంత మంది ఆడపిల్లలు ఉన్నా అందరికి ఒక్కొక్కరికి రూ. 1500 చొప్పున వారి ఖాతాల్లో జమ చేస్తానని అలాగే ప్రతి ఇంటికి గృహ అవసరాల కోసం ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తానని మహిళలకు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా రవాణా సౌకర్యం కలిస్తానని మహిళలను మహాశక్తిగా మారుస్తానన్నారు. అలాగే నిరుద్యోగులకు పరిశ్రమలు ఏర్పాటు చేసి 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా ముందుకు పోతానన్నారు. అంత వరకు ప్రతినిరుద్యోగికి రూ.3వేలు నెల నెల అందిస్తానన్నారు అలాగే పులివెందుల ప్రాంతంలో పొలాల వద్ద అడవి జంతువుల బారీ నుంచి విముక్తి చెందడానికి పెన్సింగ్ కట్టుకోవడానికి ఆర్థిక సహాయం అందిస్తానన్నారు. అలాగే రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలను అందిస్తానన్నారు. మళ్ళి రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటిన్లను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవట్, ప్రజల భాగస్వామ్యంతో పరిశ్రమలను స్థాపించి ప్రతి యువతను పారిశ్రామిక వేత్తగా చేస్తానన్నారు. రాష్ట్ర అభివృద్ధి తన అభిమతమన్నారు. పులివెందులలో తెలుగుదేశం ఎగరవేయడం తన చిరకాల వాంఛ అని ఆయన అన్నారు. సంపదను సృష్టించే తెదేపా నని తేదేపాకు పట్టం కడితే రాష్ట్ర అభివృద్ధితో పాటు పులివెందుల ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రజలకు నేను అన్నం పెడితే జగన్ సున్నం పెట్టారన్నారు. వైకాపా నాయకులు చంద్రబాబుకు వయస్సు అయిపోయిందని రాష్ట్రాన్ని పరిపాలించలేడని విమర్శింస్తున్నారని కాని వయస్సు పెరగడమనేది నాకు అంకె మాత్రమేనని ఆయన అన్నారు. అంతకు మునుపు ప్రాజెక్టులను పరిశీలించిన అనంతరం సింహాద్రిపురం నందు నియోజకవర్గ ఇన్‌చార్జి బి.టెక్.రవి ఇంటికి వెళ్ళి తేనేటి విందును స్వీకరించారు. అక్కడి నుంచి పులివెందులకు చేరుకొని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఇంటి చేరుకొని అల్పాహారాన్ని స్వీకరించారు. అనంతరం రోడ్డు షో ద్వారా పూలఅంగళ్లు సర్కిల్ వద్దకు చేరుకున్నారు. అక్కడ పులివెందుల రైతులు చీనిపండ్లతో తయారు చేసిన గజమాలతో చంద్రబాబు నాయుడును సత్కరించారు. అక్కడి నుంచి వెంకటేశ్వరస్వామి దేవాలయం సమీపంలో ఏర్పాటు చేసిన సభా స్థలానికి చేరుకున్నారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి బి.టెక్ రవి, తేదేపా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిలు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్య క్రమంలో జిల్లాలోని వివిధ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు పుత్తా నరసింహారెడ్గి, పుట్టా సుధాకర్ యాదవ్, ఉక్కు ప్రవీణ్, సురేష్ నాయుడు, లక్ష్మిరెడ్డి, యుక్తియార్ తదితర తేదేపా నాయకులు పాల్గొన్నారు.




పైడిపాలెం ప్రాజెక్టును పరిశీలిస్తున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పులివెందులలోని బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహిని

# సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధ భేరి మోగిద్దాం

## - మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు

జమ్మలమడుగు, ఆగస్టు 2, ప్రభాతవార్త:

సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధ భేరి మోగించామని వైకాపా ప్రభుత్వాన్ని జిల్లా పర్యటనలో భాగంగా మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రాజెక్టుల విషయంలో గత టీడీపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేసిందన్నారు. చరిత్రలో చూశాం నీటి కోసం దేశాలు, రాష్ట్రాల మధ్య యుద్ధాలు జరిగాయని గుర్తు చేశారు. కడప జిల్లాకు గండికోట ఒక టూరిస్ట్ హబ్ అని ప్రపంచంలో గుర్తింపు పొందిన గ్రాండ్ కెన్యాన్‌ని పోలి ఉండే గండికోట అని కొనియాడారు. టీడీపీ హయాంలో ప్రాజెక్టులకు రూ.68,293 కోట్లు ఖర్చు చేశామన్నారు. వైసీపీ రూ.22,165 కోట్లు మాత్రమే ఖర్చుచేసిందన్నారు. నదుల అనుసందానం చేయాలని గత టీడీపీ కంకణం కట్టుకుందని నదుల అనుసందానం జరిగితే నీటి కొరత ఉండదన్నారు. పోలవరం పూర్తయితే ప్రతి ఎకరాకు నీరు అందుతుందని తెలిపారు. పోలవరం ఏపీకి వరమన్నారు. గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానం, నదుల అనుసంధానం నా జీవిత ఆశయమని పేర్కొన్నారు. రాయలసీమలో నీటి ఎద్దడి లేకుండా చేయడంలో జగన్ విఫలమయ్యారని మండిపడ్డారు. రాయలసీమలో 5ఏళ్లలో 12,441 కోట్లు టీడీపీ ఖర్చు చేసి చేసింది. ప్రాజెక్టుల గురించి మాట్లాడమంటే వైసీపీ మంత్రులు బ్రో సినిమా గురించి మాట్లాడతారన్నారు. గండికోట, సీబీఆర్ ఫేజ్-2 పేరుతో 10 శాతం పనులు కూడా చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క రాయలసీమలోనే 14 ప్రాజెక్టులు ప్రీ క్లోజర్ చేసిన వైసీపీ. పెద్దిరెడ్డి కోసం కొత్త ప్రాజెక్టులు, రాష్ట్రంలో కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వకుండా ఏడిపిస్తున్నారన్నారు. పెద్దిరెడ్డికి మాత్రం రూ.600 కోట్లు బిల్లులు క్లియర్ చేశారన్నారు. కడప స్టీల్ ప్లాంట్ కడప జిల్లా ప్రజల ఆకాంక్ష అని స్టీల్ ప్లాంట్ పేరిట హంగామా చేస్తున్న సీఎం జగన్ అని విరుచుకుపడ్డారు.

# ముస్లీం మైనారిటీల కోసం ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు

### రంజాన్ తోఫా, దుల్హన్ పథకం, దుకాన్, మకాన్ పునరుద్ధరణ
### పేద ముస్లీంలకు ప్రభత్వ ఖర్చుతో హజ్ యాతక్రు ఏర్పాటు
### ఇంటింటికి నల్లారి కార్యక్రమంలో తెదేపా జాతీయ నేత కిశోర్‌కుమార్‌రెడ్డి



ఇంటింటికి నల్లారి కార్యక్రమంలో తెదేపా జాతీయ నేత కిశోర్‌కుమార్‌రెడ్డి

పీలేరు, ఆగస్టు 2 ప్రభాతవార్తః

గుర్రంకొండ ముస్లీంలకు ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేసి మహిళలు, చిరు వ్యాపారులకు ఆర్థికంగా ఆదుకోవడమే తెదేపా లక్ష్యమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. గుర్రంకొండ మండలంలోని చిట్టి బోయనపల్లె ఇందిరమ్మ కాలనీలో పలు వీధుల్లో ఇంటింటికి నల్లారి కార్యక్రమంలో పాల్గొనా న్నరు. ఆయనకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. రాబోయే ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్న సంక్షేమ పథకాలు వివరిస్తూ వారి సమస్యలు వింటూ భరోసా కల్పిస్తూ తెదేపా ముస్లీంల అభివద్ధి ధ్యేయంగా చేపట్టే కార్యక్రమాన్ని వివరిస్తూ కొన సాగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లీం వక్ఫ్‌బోర్డు భూఏములు పరిరక్షణ కోసం జ్యుడిషియరీ అధికారం కల్పిస్తూ ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడానికి శ్రీకారం చుట్టనుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పుణ్యమా అంటూ తెదేపా ప్రవేశ పెట్టిన పథకాలను ఆపేసి ముస్లీంలకు తీరని ద్రోహం చేశారన్నారు. తెదేపా అధికారంలోకి వస్తే ఆపేసిన పథకాలన్ని పునరుద్ధరణ చేస్తూ మరిన్ని పథకాలు అందించే దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. ముస్లీంల కోసం తెదేపా ఏవైతే సంక్షేమ పథకాలు, అభివద్ధి పునాదులు వేయబోతుందని సరికొత్త ఆలోచనలతో ముస్లీం అభివద్ధిని నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామంలో పర్యటించి వివరిస్తామని కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈకార్య క్రమంలో మండలాధ్యక్షులు జగదీష్, దద్దాల హరిప్రసాద్ నాయుడు, తెదేపా యువత అధ్యక్షులు మహేంద్రరెడ్డి, మురళి, ప్రకాష్, యల్లప్ప, ఆనంద్,మూర్తి, ప్రసాద్‌నాయుడు, తన్వీర్ అహ్మద్, భాస్కర, మహల్ మున్వర్, తెదేపా నాయకులు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరిద్దాం

## శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు, ఆగస్టు 2 ప్రభాతవార్తః

రాష్ట్రాభివద్ధి ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కషిచేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించడం మనందరి బా ధ్యత అని శాసన సభ్యులు చింతల రామ చంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మ న ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం పీలేరు మండలంలోని బోడు మల్లువారిపల్లె పంచాయతీ పరిధిలోని వినాయకనగర్, ఏటి.నగర్, మేకలవాని కాలువ, దుర్గానగర్, కోటిగారిపల్లె తదితర ప్రాంతాలలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒవైపు రాష్ట్ర అభివద్ధి కోసం పాటుపడుతూ మరో వైపు ప్రజల కనీస అవసరాలను గుర్తించి ఎప్పటి కప్పుడు తీరుస్తున్నారన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను, నవరత్నాలు ద్వారా సుమారు వందశాతం మేర కు పూర్తిచేశారని అంతేకాకుండా ప్రజలు మేలు కోరి తాను ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తున్న ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజలు ద్వారా గుర్తించిన స్థానిక సమస్యలను పరిష్కరించాలని మండల స్థాయి అధి కారులను ఆదేశించారు. ఈసందర్భంగా స్థానిక దుర్గా గ్యాస్ అధినేత అమరేంద్రనాయక్, సిబ్బంది ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో పీలేరు మాజీ ఎమ్మెల్యే జీవి. శ్రీనాథరెడ్డి, జడ్పీటీసీ ఏటి. రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచి హబీబ్‌బాషా, వైసీపీ నాయకులు జీవి.రాకేష్‌రెడ్డి, జ్ఞానశేఖర్ బోడుమల్లువారిపల్లె పంచాయతీ సర్పంచి భర్త అమర్నాథ్ రెడ్డి, ఉమాకాంత్‌రెడ్డి, తదితర నాయకులతో పాటు ఎంపీడీఓ మురళీమోహన్‌రెడ్డి, తహాశీల్దారు దనుంజయులు, పలు శాఖల అధికారులు తదితర వైకాప నాయకులు పాల్గొన్నారు.




# వైసిపి నాయకులు రాకతో కాసేపు ఉత్కంఠ

## పరిస్థితిని అదుపులోకి తెచ్చిన పోలీసులు




జై జగన్ అంటూ నినాదాలు వైసిపి నాయకులు, అడ్డుపడుతున్న నాయకులను అదుపుచేస్తున్న పోలీసులు

పులివెందుల, ఆగస్టు 2 ప్రభాతవార్త :

చంద్రబాబు నాయుడు పర్యటించనున్న నేపథ్యంలో పులివెందుల పూలంగళ్ల వద్ద వైఎస్సార్‌సిపికి చెందిన కొంతమంది వైసిపి జెండాలు పట్టుకొని కేకలు వేయడంతో తేదేపా వర్గీయులు మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పులివెందుల పర్యటన సందర్భంగా తెదేపా శ్రేణులు పులివెందుల పూలంగళ్ల వద్ద భారీగా చేరుకున్నారు. అయితే వైకాపా శ్రేణులు రెండు వాహనాల్లో వైకాపా జెండా చేతబట్టి జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ ఇక్కడికి రావడంతో, దీంతో కోపోద్రిక్తులైన టిడిపి శ్రేణులు వారిని వెంబడించారు. దీంతో కొద్దిసేపు పట్టణంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది క్రింద పడిన వైకాపా జెండాను తెలుగుదేశం కార్యకర్తలు కాల్చాలని చూస్తున్న తరుణంలో అక్కడే ఉన్న ఒక వైకాపా కార్యకర్త జెండాపై నీళ్లు చల్లారు. అక్కడే ఉన్న పోలీసులు వారిని చెదరగొట్టి వైకాపా కార ్యకర్తను అక్కడి నుంచి పంపించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

# రాయచోటి మున్సిపాలిటీకి పెరిగిన హోదా

### గ్రేడ్ 1 నుంచి స్పెషల్ గ్రేడ్‌గా అప్‌గ్రేడ్
### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



రాయచోటి ఆగస్టు 2, ప్రభాతవార్త

రాయచోటి మున్సిపాలిటీ హెూదా గ్రేడ్ 1 నుంచి స్పెషల్ గ్రేడ్‌గా ఆప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం నుంచి జిఓఎంఎస్ నెంబర్ 104ను జారీ చేశారు. గతం లో గ్రేడ్ 3గా ఉన్న మున్సిపాలిటీ ని గ్రేడ్ 1 గా శ్రీకాంత్ రెడ్డి అప్‌గ్రేడ్ చేయించి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేసారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో పంచాయితీ నుంచి 29-04. 2005 న రాయచోటి పట్టణం థర్డ్ గ్రేడ్ మున్సిపాలిటీగా అవతరించింది. మున్సిపాలిటీ అయ్యాక 31 వార్డ్ లుగా ఏర్పడ్డాయి.శ్రీకాంత్ రెడ్డి కృషితో గ్రేడ్ 3 నుంచి గ్రేడ్ 1 అప్ గ్రేడ్‌గా మార్పు చేయించారు. రాయచోటిని జిల్లా కేంద్రం చేయించి రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపును తెచ్చారు. ప్రస్తుత మున్సిపాలిటీ ఆదాయం రూ.6 కోట్లకు పైబడి ఉంది.పట్టణంలో సుమారు లక్ష పదివేల మందికి పైగా ప్రజలునివసిస్తున్నారు. నిత్యం రాయచోటి పట్టణానికి ఇతర ప్రాంతాలనుంచి వివిధ అవసరాల నిమిత్తం 10 వేల మందికి పైగా వచ్చి వెళుతుంటారు.కాగా పట్టణ ప్రజలకు మున్ని పాలిటీ ద్వారా అందించే సేవలు, అభివృద్ధి పనులు పెరగాలంటే స్థానికం గా సమకూరే నిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే నిధులతో పాటు హడ్కో లాంటి ఆర్థిక సంస్థలు ఇచ్చే రుణాలు కూడా అవసరమవు తాయి. ఆర్థికంగా మున్సిపాలిటీకి ఉన్న జవసత్వాలను ప్రామాణికంగా తీసుకుని, పట్టణంలో నివసిస్తున్న జనాభాను కొల మానికంగా అందించాల్సి సేవలు, వాటిని మెరుగుపరచాల్సింన అంశాలపై ప్రభుత్వాలు, ఆర్థిక సంస్థలు ఆసక్తి చూపు తాయి. ప్రభుత్వాలు నిధుల కేటాయింపు, వివిధ పథకాలను అమలు పరిచే విషయంలో గ్రేడ్ 1 మున్సిపాలిటీల కంటే స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీలకు అధిక ప్రాధాన్యతలు ఉంటాయి. లక్ష జనాభాకు పైగా ఉన్న రాయ చోటి పట్టణ ప్రజలకు మరిన్ని సౌకర్యాలు మున్సిపాలిటీ ద్వారా అందించడానికి స్పెషల్ గ్రేడ్ హెూదా దోహదపడుతుంది. సిబ్బంది పెరిగి ప్రజలకు మరిన్ని సేవలు త్వరితగతిన అందుతాయి. స్పెషల్ గ్రేడ్ కావడంతో పట్టణ ప్రజలు ఇకనైనా అభివృద్ధి చెందు తుందని ఆశతో ఎదురుచూస్తున్నారు

## మైదుకూరు సిఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనాథ్‌రెడ్డి

మైదుకూరు ఆగస్టు 2, ప్రభాతవార్త



మైదుకూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా శ్రీనాథ్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు, ఈయన ప్రస్తుతం కర్నూలు ఏసీబీ నుంచి తిరిగి మైదుకూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బదిలీపై వచ్చారు. ఈయన గతంలో మైదుకూరు రూరల్ సిఐగా పని చేశారు.

## హుండీ లెక్కింపు

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 2, ప్రభాతవార్త



బొల్లవరంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానము హుండీని బుధవారం లెక్కించగా 8నెలలకు గాను 5,77,376-00 రూపాయలు దేవస్థానానికి ఆదాయం వచ్చిందని దేవస్థాన చైర్మన్ గోనా ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చలపతి, చాడ రామకృష్ణా రెడ్డి, కాకరాడ రాజశేఖర్, గాలి మురిళి క్రిష్ణాయాదవ్, ఈవోలు ప్రసాదు రావు, ఓగన్ మోహన్‌రెడ్డి జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్ రెడ్డి, పూజారులో భక్తులు పాల్గొన్నారు.

## సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ కిట్ పంపిణీ

### ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి

మైదుకూరు ఆగస్టు 2, ప్రభాతవార్త



వైయస్సార్ సంపూర్ణ పోషణ టెక్ హెూమ్ రేషన్ కిట్ పంపిణీ కార్యక్రమం మైదుకూరు ఎంపీడీఓ కార్యాలయం ఆవర ణం లో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి పాల్గొని గర్భవతులకు రేషన్ కిట్ పంపిణి చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గర్భవతులు, బాలింతల సౌకర్యార్థం ఇంటికే పోషకాహార కిట్ పంపిణీ కార్యక్రమానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారన్నారు.గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందజేయాలని సీఎం జగన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిచారన్నారు. పుట్టబోయే బిడ్డ పటిష్టంగా, బలంగా ఉండాలంటే తల్లి పౌష్టికహారం తప్పకుండా తీసుకోవాలనే ఉద్దేశ్యంతో జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి అవ్వ తాతల వరకు ప్రతి ఒక్కరి గురించి సీఎం జగన్ ఆలోచిస్తున్నారని అన్నారు. గర్భిణీలను ఆశీర్వదించి టేక్ హెూమ్ రేషన్ కిట్ అందించారు.పుట్టిన మరియు పుట్టబోయే బిడ్డ తల్లికి భారం కాకూడదని పిల్లల చదువుకు అయ్యే ఖర్చును అమ్మ ఒడి పథకం ద్వారా అందిస్తున్నామన్నారు. మహిళల గురించి ఇంత గా ఆలోచిస్తున్న ఏకైక సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మండల ప్రెసిడెంట్ థామస్, వైస్ ప్రెసిడెంట్ ఊటుకూరి రఘురామిరెడ్డి, చాపాడు ఎంపీపీ లక్ష్మయ్య, అట్లూరి సుబ్బారెడ్డి,ఎంపీడీవో రమణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మూలే సుధాకర్ రెడ్డి,సీడీపీఓ శ్రీదేవి, సూపర్వైజర్లు రాజ్యలక్ష్మి,శుభరత్నమ్మ అంగన్వాడీ కార్యాకర్తలు, పలు గ్రామాల గర్భిణీలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వీట్లు పంపిణీ

గాలివీడు ఆగస్టు 2, ప్రభాతవార్త



వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కస్తూరిభా పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు,బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన ద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కష్టపడి చదివి ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.బుధవారం మండలకేంద్రం స్థానిక వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి నివాసంలో పెద్దఎత్తున వైకాపా నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని పూలమాలలు,బొకేలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.సాయంకాలం కాపు నాయకులు తంగాల వేణుగోపాల్ మిషన్ , బలిజేపల్లి దగ్గర గల జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో కేక్ కట్ చేసి కార్యకర్తలకు విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు.ఇంత పెద్ద ఎత్తున తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన వైకాపా నాయకులకు,కార్యకర్తలకు అయాన ధన్యవాదాలు తెలిపారు.

## రెగ్యులర్ డీబీసీడబ్ల్యూఓను నియమించాలి

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 2, ప్రభాతవార్త:

వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖకు జిల్లా అధికారిగా రెగ్యులర్ డీబీసీ డబ్ల్యూఓను నియమించాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస్‌వైఎఫ్) ఆధ్వర్యంలో జాయింట్ డైరెక్టర్ (బీసీ వెల్ఫేర్) శ్రీధర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖకు రెగ్యులర్ డీబీసీడబ్ల్యూఓ లేకపోవడం వల్ల జిల్లాలోని బీసీ హాస్టల్స్ అన్ని సమస్య వలయంలో ఉన్నాయని పేర్కొన్నారు. నెలకొందన్నారు. ఇప్పటికైనా తమరు స్పందించి వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖకు రెగ్యులర్ డీబీసీ డబ్ల్యూఓను నియమిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఓరు గంటి నాగేంద్రబాబు, జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్, నగర నాయకులు చరణ్, అఖిల్ పాల్గొన్నారు.

## నేడు మణిపూర్ సంఘటనపై శాంతియుత ర్యాలీ

బద్వేలు, ఆగష్టు 02 ప్రభాతవార్త :



మణిపూర్‌లో జరుగుతున్న హింసా కాండను మానవీయ కోణంలో వ్యతిరేకిస్తూ అందుకు నిరసనగా నేడు బద్వేలులో పీస్ కమిటీ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీని సర్వ మత సమ్మేళనంగా మైనారిటీ సంఘాలు, ప్రజా సంఘాలతో నిర్వహించనున్నారు. సిద్దవటం రోడ్‌లోని చర్చ్ నుండి ఈ శాంతియుత ర్యాలీ ప్రారంభమై మైదుకూరు రోడ్‌లోని గాంధీ విగ్రహం వరకు, అక్కడి నుండి నెల్లూరు రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, తిరిగి నాలుగు రోడ్ల కూడలికి చేరుకొని 10 నిమిషాలు మానవహారం నిర్వహించనున్నట్లు పీస్ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై మణిపూర్ సంఘటపై సంఘీభావం తెలపాలని కోరారు.

## చాపకింద నీరులా ఎర్రచందనం అక్రమ రవాణా

ఖాజీపేట ఆగస్టు 1, ప్రభాతవార్త



ఎర్రచందనం దుంగలు (ఫైల్‌ఫోటో)

గత కొంతకాలంగా స్తబ్దుగా ఉన్న ఎర్రచందన అక్రమార్కులు నెల రోజుల నుంచి మళ్లీ జోరుగా అక్రమ రవాణా కొనసాగిస్తున్నట్లు గుసగుసలు వినబడు తున్నాయి. కొద్దిరోజులుగా ఎర్రచందన అక్రమ రవాణా అరికట్టిన అధికారులు ఇప్పుడు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ మధ్యకాలంలో కొన్నిచోట్ల చెక్‌పోస్టులు కూడా తీసివేయడం ఎర్రచందనం స్మగ్లర్లకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఇప్పటివరకు తమిళ కూలీలతో రవాణా సాగిస్తున్న విషయం అందరికి తెలిసిందే అయితే వారు వచ్చి పోవడం చాలా మందికి తెలియడంతో దానిని ఇప్పుడు స్థానికుల సహకారంతో సాగిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం జాతీయ రహదారిలో ఉన్న రెండు చెక్‌పోస్టులను తొలగించదంతో వారి అక్రమ రవాణాకు మార్గాన్ని సుగుమం చేశారు అధికారుల కళ్ళు కప్పి కొత్త దారిలో అక్రమ రవాణా సాగిస్తున్నారు. ఇదంతా ఒక ఎత్తైతే ఎర్రచందనం రవాణా స్మగ్లర్లు పట్టుకున్న వారిని తిరుపతికి తరలించి అక్కడ అధికారుల సమక్షంలో వారిని హాజరుపరచడం లాంటివి పోలీసులకు ఇటు ఫారెస్ట్ అధికారులకు తలనొప్పిగా తయారు కావడంతో వారు కూడా రవాణా జరుగుతున్న పట్టి పట్టనట్టు ఉన్నారంటే ఆశ్చర్యం లేదు. గతంలో ప్రొద్దుటూరులో ఫారెస్ట్ అధికారులకు నిందితులను అప్పగించి కేసు నమోదు చేసేవారు ప్రస్తుత పరిస్థితులలో దానిని తిరుపతికి మార్చడంతో వారిని ఎర్రచందన నిందితులను అక్కడ హాజరుపరచడానికి రవాణా ఖర్చు లతో సహా సరైన సౌకర్యాలు లేకపోవడంతో అధికారులు కూడా చూసి చూడ నట్లు వదిలేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. గతంలో ఖాజీపేట మండలంలోని ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న స్థానిక స్మగ్లర్లు కొందరు మళ్లీ ఇప్పుడు యదేచ్ఛగా రవాణా సాగిస్తున్నారు దానికి ప్రధాన కారణం అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడమేనని తెలుస్తోంది.

## అధ్యక్షునిగా విశ్వనాథరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 2, ప్రభాతవార్త:

కడప జిల్లా ఎలిమెంటరీ సెకెండరీ టీచర్స్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ నూతన అధ్యక్షునిగా చెల్లా విశ్వనాథరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో అధ్యక్షునిగా పని చేస్తున్న లక్ష్మీ రాజా రాజీనామా చేయడంతో ఖాళీ అయిన అధ్యక్ష స్థానానికి ఎన్నిక నిర్వహించగా విశ్వనాథరెడ్డి ఒక్కరే నామినేషన్ దాఖలు చేయగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఆయన వి.ఎన్.పల్లె మండలంలో స్కూలు అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. పబ్బాపురం హౌస్ బిల్డింగ్ సొసైటీలో అనేక సవాళ్లు ఉన్నాయని వాటిని సమర్థవంతంగా పరిష్కరించి సొసైటీ సభ్యులకు న్యాయం చేస్తానని ఈ సందర్భంగా విశ్వనాథ్‌రెడ్డి స్పష్టం చేశారు. అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని తన మీద పెట్టిన గురుతర బాధ్యతలను విధిగా నిర్వహిస్తానని తెలిపారు.

## తల్లి, పిల్లల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత

### – డీపీఎంఓ డాక్టర్ లోకవర్ధన్

కలికిరి, ఆగస్టు 2, ప్రభాతవార్త:



తల్లీ, పిల్లల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత అని అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి (డీపీఎంఓ) డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. డాక్టర్ వైయస్ఆర్ సంపూర్ణ పోషణ టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.లోకవర్ధన్ మాట్లాడుతూ తల్లీ పిల్లల ఆరోగ్యం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగానే అంగన్‌వాడి కేంద్రాల ద్వారా వైయస్ఆర్ సంపూర్ణ పోషన కిట్ అందివ్వడం జరుగుతుంది. ఇందులో బియ్యం 3 కేజీలు, పాలు 5 లీటర్లు, కోడి గుడ్లు 25, బెల్లం 250 గ్రాములు, రాగి పిండి 2 కేజీలు, కర్జూరపు కాయలు 250 గ్రాములు, కందిపప్పు కేజీ, నూనె అర లీటరు, అటుకులు కేజీ ఇవ్వడం జరుగుతుంది రక్తహీనత లేకుండా ఉండేందుకు ఆరోగ్యవంతమైన బిడ్డ జన్మించడానికి ఇస్తారని తెలిపారు. జడ్పీటీసీ వైద్య, విద్య స్టాండింగ్ కమిటీ సభ్యులు కాకర్ల పద్మజ మాట్లాడుతూ రక్తహీనతకు గర్భవతులు, బాలింతలు గురి కాకుండా ఉండేందుకు డా.వైఎస్ఆర్ సంపూర్ణ పోషన్ కిట్ సీఎం అందజేస్తున్నారని తెలిపారు. కలికిరి సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో వాటి పరిధిలోని లబ్ధిదారులకు రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహ్మద్ రఫీ మాట్లాడారు. అనంతరం గర్భవతులకు డా.వైఎస్ఆర్ పోషన్ కిట్‌ను జడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీడీవో, అంగన్‌వాడీ పర్యవేక్షకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు అమ్మాజీ, ప్రసన్న, ఎంఎస్‌కేలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాతా శిశు సంరక్షణకే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ

### – మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి

తంబళ్లపల్లె, ఆగస్టు 2, ప్రభాతవార్త:



అంగన్‌వాడీ సెంటర్ల పరిధిలోని మాతా శిశు సంరక్షణ కోసమే వైఎస్ఆర్ సంపూర్ణ ఆరోగ్య పోషణ కార్యక్రమం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఐసీడీఎస్ సీడీపీవో నాగవేణి ఆధ్వర్యంలో గర్భిణీ, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ ఆరోగ్య పోషణ కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం కోసం సుదూర ప్రాంతాలలోని అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లడానికి ఇబ్బంది పడేవారన్నారు. నేడు ఆ సమస్య లేకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాతా శిశు సంక్షేమమే ధ్యేయంగా వైఎస్ఆర్ సంపూర్ణ ఆరోగ్య పోషన్ టేక్ హోం కిట్స్ ద్వారా వారికి లబ్ది చేకూరుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జగన్ ప్రభుత్వం అంగన్ వాడీ సెంటర్లు నాడు-నేడుతో ఆధునికీకరణ, అంగన్ వాడీ స్థాయి నుంచి చిన్నారులకు వైవిధ్యమైన విద్య, గర్భిణీ బాలింతల సంక్షేమం కోసం వారి ఇంటికే పోషకాహారం అందించిన ఘనత ప్రభుత్వానికి దక్కిం దన్నారు. అనంతరం మండలంలోని 605 మంది బాలింతలు, 595 మంది గర్భిణీలకు వైఎస్ఆర్ సంపూర్ణ ఆరోగ్య పోషణ టేక్ హోం కిట్లు ప్రజా ప్రతినిధులు అందజేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కోటిరెడ్డి, ఎంపీ డీవో సురేంద్రనాథ్, ఎంఈవో త్యాగరాజు, కోఆప్షన్ మెంబర్ జమాల్ బాషా, ఏపీఎం గంగాధర్, ఎంపీహెచ్ఈవో వెంకటరమణ, వైకాపా మండల అధ్యక్షుడు చౌడేశ్వర, ఆర్‌బీకే ఛైర్మన్ రెడ్డి మల్‌రెడ్డి, సూపర్‌వైజర్లు రాధ, ధనలక్ష్మి, కుసుమ రాణి, అంగన్‌వాడీలు, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## మామిడి రైతులకు అవగాహన శిక్షణ శిబిరం

### ఉద్యాన అధికారి సురేష్‌బాబు

నందలూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త

బుధవారం నందలూరు మండలంలోని లేబాక, ఆడపూరు రైతుభరోసా కేంద్రాల పరిధిలో మామిడి రైతులకు కాయ కోత అనంతరం చేపట్టాల్సిన కొమ్మ కత్తిరింపు విధానం, ఎరువుల యాజమాన్యం, బోర్డో పేస్ట్ వాడకం, పచ్చరొట్ట పైర్లు సాగు, తెగుళ్లు, పురుగుల సస్యరక్షణపై ఉద్యాన అధికారి జి.సురేష్‌బాబు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాయ కోత అనంతరం చెట్లకు 15 నుంచి 20 రోజులు వి శ్రాంతి ఇచ్చి కొమ్మ కత్తిరింపులు చేపట్టాలని సూచించారు. గుబురుగా పెరిగిన చెట్లల్లో సూర్యరశ్మి, గాలి చెట్టులోపలకి ప్రసరించేలా తలపై కొమ్మలను, తూర్పు, పడమర దిక్కులవైపు ఉన్న కొమ్మలను ఎండు పుల్లలను, చీడపీలు ఆశించిన కొమ్మలను కత్తిరించి తొలగించాలని సూచించారు. కత్తిరింపులు చేసిన వెంటనే చెట్టు మొత్తం తడిచేలాగా 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. మామిడి సాగు చేసే రైతులందరూ కత్తిరింపులు కచ్చితంగా చేయాలని సూచించారు. 10 సంవత్సరాలు పైబడిన చెట్లల్లో చెట్టుకు 4 నుంచి 5 అడుగుల దూరంలో గాడి తీసి మొదటి దఫాగా ప్రతిచెట్టుకు 50 కిలోల పశువుల ఎరువు, ఒక కిలో యూరియా, 5 కిలోలు సింగిల్ సూపర్‌పాస్పేట్, 750 గ్రాములు పొటాషియం వేసి మట్టిలో కలిపి నీరు పారించాలని తెలియజేశారు. సూక్ష్మదాతు మూలకాల లోపాలను నివారించుకోవడానికి 5 గ్రాములు ఫార్ములు, 4 లీటరు నీటికి కలిపి 15 రోజులు వ్యవధిలో 2 నుంచి 3 సార్లు పిచికారి చేయాలని తెలిపారు.

## పల్లెలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మీ

కేవి.పల్లె,ఆగస్టు 2 ప్రభాతవార్తః



మండలంలోని తిమ్మాపురం సచివాలయంను బుధవారం పంచాయతీ అధికారి ధనలక్ష్మి పరిశీలించారు. మండలంలోని అందరు పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓ, ఈవోపీఆర్డీలు విధిగా హాజరైనారు. ఇందులో భాగంగా డీపీఓ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ప్రతి రోజు కూడా చెత్తను సేకరించి సంపదను సష్టించి పల్లెలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంను సందర్శించి అక్కడ గర్భవతులకు వైఎస్సార్ కిట్టులను అందించారు. సచివాలయ సిబ్బంది విధిగా హాజరై ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. పంచాయతీ రికార్డులను పారదర్శకంగా నిర్వహించా లన్నారు. 15వ తేదీ నుంచి అన్ని పంచాయతీలలో పన్నులు వసూలును నగదు రహిత లావాదేవీలుగా వసూలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉపేంద్ర రెడ్డి పీఓఆర్డీ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలను త్వరగా పరిష్కరించండి : ఎమ్మెల్యే

కమలాపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త:

కమలాపురం పట్టణంలో బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, సి.కె.దిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డిలు హాజరై ప్రసంగించారు. అర్హులైన వారందరికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వారికి అందేటట్లు కృషి చేయాలని అధికారులకు తెలిపారు. అలాగే ప్రజల నుంచి వచ్చిన వినతి పత్రాలను పరిశీలించి వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర వైస్ చైర్మన్‌లు శ్రీనివాసరెడ్డి, సాదిక్, కమిషనర్ సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మండల స్థాయి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఓట్ల తొలగింపుపై ఫిర్యాదు

వాల్మీకిపురం, ఆగస్టు 2 ప్రభాతవార్తః



కొత్త ఓటరు జాబితాలో అర్హత ఉన్న ఓటర్లను తొలగించడం ఎంతవరకు సబబని తెదేపా రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జునరెడ్డిలు రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. స్థానికంగా ఉంటూ అర్హత ఉన్న ఓటర్ల తొలగింపును నిరసిస్తూ బుధవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట తెదేపా నాయకులతో కలిసి వారు నిరసనలు వ్యక్తం చేసి తహశీల్దారు ఫిరోజ్‌ఖాన్‌కు ఓట్లు తొలగింపుపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 128 బూతులో పాత ఓటరు జాబితాలో 775 ఉన్నాయి. ప్రస్తుతం అధికారులు జారీచేసిన 758 తో కూడిన కొత్త ఓటరు జాబితా సహాయంతో తెదేపా ఆధ్వర్యంలో ప్రభుత్వం బీఎల్ఓలతో పాటు తెదేపాకు చెందిన బీఎల్ఏల సహాయంతోఓటరు జాబితాను పరిశీలించారు. ఇందులో 17 మంది అర్హత ఉన్న ఓటర్లను తొలగించడం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు. ఇదంతా అధికార పార్టీ కుట్ర అని వారు ఆరోపించారు. దీనిపై తాము కలెక్టర్‌కు, కేంద్ర, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్‌లకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. తక్షణమే తహశీల్దారు చర్యలు తీసుకుని తొలగించిన వారికి ఓటు హక్కు కల్పించాలని డిమాండు చేశారు. లేనిపక్షంలో న్యాయపోరాటానికి దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు గాంధీపేట రమణ, సయ్యద్ బాషా, పీవీ రాజేంద్రాచారి, కోసూరి రమేష్, మురళి, ఆది, సుధాకర్‌రెడ్డి ఆనంద, రామకృష్ణ పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమాన్ని దష్టిలో పెట్టుకుని ముందుకెళ్తాం

వాల్మీకిపురం, ఆగస్టు 2 ప్రభాతవార్తః



స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం నూతన అధ్యక్షుడిగా వాల్మీకి పురంపట్టణానికి చెందిన శ్రీధర్ రాయల్ బుధవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. సహకార సంఘం నూతన డైరెక్టర్లుగా నరసింహారెడ్డి, చంద్రశేఖరు బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీధర్ రాయల్ మాట్లాడుతూ రైతుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహకారంతో ప్రాథమిక సహకార సంఘాన్ని అభివద్ధి పథంలో నడుపుతామని రైతుల సంక్షేమాన్ని దష్టిలో ఉంచుకుని ముందుకెళ్లామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యులు చింతల శివానందరెడ్డి, చింతల ఆనందరెడ్డి, ఆర్‌బీకే ఛైర్మన్ నీళ్ల భాస్కర్, ఉప సర్పంచి కేశవరెడ్డి, రాయుడు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షలు

వాల్మీకిపురం, ఆగస్టు 2 ప్రభాతవార్తః



స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణంలో శ్రీషిరిడిసాయి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో తిరుపతి అరవింద్ నేత్రాలయం వారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈవైద్య శిబిరంలో 97 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు, అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం కంటి సమస్యలున్న 36 మంది వదులకు ఉచితంగా కంటి చికిత్సలకు ఎంపిక చేశారు. త్వరలో వీరందరిని తిరుపతి అరవింద నేత్రాలయానికి తరలించి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు ఆసుపత్రి వైద్యురాలు లహరి తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచి కేశవరెడ్డి , నాయకులు చింతల ఆనందరెడ్డి, ఆసుపత్రి సిబ్బంది వద్దులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం అంగన్‌వాడీ కేంద్రం డీపీఓ తనిఖీ

కేవి.పల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్తః



మండలంలోని తిమ్మాపురం అంగన్ వాడీ కేంద్రంను బుధవారం ప్రాజెక్ట్ డైరెక్టర్ ధనలక్ష్మి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రీ స్కూల్ పిల్లలను వన్‌వన్ పీపీ టు కార్యక్రమాలు గురించి పిల్లలతో మాట్లాడారు. అనంతరం టెక్‌హోమ్ రేషన్ ఎఫ్ఎఫ్ ఆర్ ఎస్ లబ్దిదారుల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు వైఎస్ఆర్ కిట్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీ డీఓ, సర ్పంచి, జడ్పీటీసీ, పంచాయతీ సెక్రటరీ, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

## జానం గంగిరెడ్డి దంపతులకు ఉత్తమ సామాజిక సేవ పురస్కారం

పీలేరు, ఆగస్టు 2 ప్రభాతవార్తః



హైదరాబాదు ఆలూరు కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ 21వ వార్షికోత్స వ వేడుకల సందర్భంగా హైదరాబాదు చిక్కడపల్లె, శ్రీత్యాగరాయ గాన సభ, కళాదీక్షితులు కళా వేదికలో అవార్డు ప్రధానోత్సవం మంగళవారం రాత్రి నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్తమ సంగీత, సాహిత్య గాన, కళా, సేవా ఉపాధ్యాయ నటీనటులు, రాజకీయ నాయకులు వ్యాపారులకు, జర్నలిస్టులకు అవార్డులు అందజేయపడ్డాయి. అందులో భాగంగా పీలేరుకు చెందిన సామాజిక కార్యకర్త మరియు పాత్రికేయులు జానం గంగిరెడ్డి ఉపాధ్యాయుని జానం సుజాత దంపతులకు సంయుక్తంగా ఉత్తమ సామాజిక సేవ అవార్డు అందజేశారు. గతంలో వీరు గిరిజన యానాదులకు బట్టలు పంపిణీ చేయడం లాంటి సేవా కార్యక్రమాలు ఎస్ఎస్‌సీ విద్యార్తులకు పబ్లిక్ పరీక్షలు సందర్భంగా విద్యాసామగ్రిని పంపిణీ చేయడం వంటి సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ ఈ ఉత్తమ సామాజిక సేవ అవార్డు బహుకరించారు. జానం దంపతులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్న గిరిజన యానాదులు బ్రతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని వారికి మిరంత సేవ చేస్తామని అన్నారు. పై అవార్డుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా శ్రీవెంకటేశ్వర విశ్వ విద్యాలయం పూర్వ ఉప కులపతి ఆచార్య కొలకలూరి ఇనాక్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కవి వడ్డేపల్లె కష్ణ, నటుడు మాణిక్, అంజనికుమారి, చౌదరిరామానాయుడు, సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఆలూరి విల్సన్, ప్రముఖ కళాకారుడు జ్యోతీరావు, పూలే గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ నారాయణస్వామి తదితరలు పాల్గొన్నారు.

## పోషకాహారాన్ని అందుబాటులోకి తేవడమే ప్రధాన లక్ష్యం

గోపవరం, ఆగస్టు 2 ప్రభాతవార్త;



పోషకాహారాలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తేవడమే ప్రధాన లక్ష్యం అని నూతనంగా ఎంపిక కాబడ్డ జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు మిరపల్లె వెంకట రమణ అన్నారు.అనంతరం ఆయన బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ మండలంలోని సోమశిల బ్యాక్ వాటర్ నుంచి లభించే, చేప, రొయ్యలను ప్రతి గ్రామంలో డొమెట్రిక్ మార్కెట్ ద్వారా ప్రజలకు అందేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు.ఇందులో బాగంగా ఎస్సి ఎస్టి బిసిల వారికి సబ్సిడితో పిష్ త్రి వీలర్ వాహనాన్ని అందచేయడం జరిగిందన్నారు.మత్స్యకారులకు నష్టాన్ని నివారించేందుకు పలు రకాలైన పథకాలను అమలులోకి తెచ్చామన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాది లబిస్తోం దన్నారు. ఫిష్ ఆంధ్ర పేరిట చేపల అమ్మకం కోసం ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పేరిట మత్స్యకారులకు వాహణాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉప మత్స్య సంచాలకులు కెఎస్‌వి నాగ లింగాచారి, బి.మఠం ఎఫ్‌డిఓ మద్దిలేటి,విఎస్ఏ కొండయ్యలు పాల్గొన్నారు.

## గర్బవతులకు బాలింతలకు పోషకాహార కిట్లు పంపిణి

గోపవరం, ఆగస్టు 2 ప్రభాతవార్త;

మండల పరిదిలోని శ్రీనివాసపుం అంగన్‌వాడీ కేద్రంలో గర్బవతులకు, బాలింతలకు అవసరమైన పోషకాహారాల కిట్లను బుదవారం పంపిణీ చేసారు. ఎంపిడిఓ హరినారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది,అనంతరం ఆయన మాట్లాడుతూ బావితరాల వారికి సంపూర్ణారోగ్యాన్ని అందించడమే ప్రదాన లక్ష్యం అన్నారు. ఇందులో బాగంగా ప్రస్తుతం అందించిన ఒక్కో కిట్టులో పలు రకిలైన పోషక పదార్దాలు ఉన్నాయన్నాయన్నారు.కార్యక్రమంలో బాగంగా మహిళలకు పోషకాహార విషయంపై అవగాహణ కల్పించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, కార్యదర్శి విజయకుమార్, మహిళా పోలీస్ మహేశ్వరి స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలన్ని నెరవేర్చిన జగన్ ప్రభుత్వం

### గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



ఖాజీపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త :

ఖాజీపేట మండలంలోని సచివాలయం02 పరిధిలోని నందిపాడు కాలనీ, పేరారెడ్డి కొట్టాలు, నందిపాడు, గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. ఎన్నికలలో చెప్పిన, చెప్పని హామీలను కూడా సీఎం జగన్ పూర్తి చేశారని విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం జగన్ మాత్రమే అని పార్టీలకు అతీతంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, ఎంపీపీ సిద్ధిక్, ఉపమండల అధ్యక్షుడు దుగ్గిరెడ్డి సిద్దు గారి చంద్ర భాస్కర్ రెడ్డి, గోపిరెడ్డి పెద్దిరెడ్డి, తవారిపల్లి అమరేశ్వర్ రెడ్డి రావులపాల్లే సర్పంచ్ శివరామిరెడ్డి, సుంకేసుల కొండారెడ్డి, కనపర్తి సుబ్బారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం:ఎంపిపి

పెద్దమండ్యం, ఆగస్టు 2

ప్రభాతవార్త



మహిళల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వలక్ష్యమని ఎంపిపి పూర్ణచంద్రికా అన్నారు. బుధవారం మండలంలోని గర్భవతులకు, బాలింతలకు సంపూర్ణ పోషణబ్యాగులను అందించారు. వీరికి అన్నిరకాల పోషకాలతో గల ఆహారం గ్రుడ్లు, పాలు, నెయ్యి అటుకులు, రాగిమాల్ట్, సద్దపిండి, ఖర్జూరము, బియ్యం, నూనె, చక్కీలు తదితర వస్తువులు ప్రతినెల అందిస్తారని తెలిపారు. ప్రతిమహిళా, బాలింత, పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని వీరికి పోషకాలతో కూడిన ఆహారం అందించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా మరణాల శాతం తగ్గి, రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీధర్, తాసీల్దార్ రాము, సర్పంచ్ బాషా, విశ్వనాధ, కంటి విశ్వనాధరెడ్డి, కోఆప్షన్‌ఖాదర్‌వల్లి, సూపర్‌వైజర్లు కళావతి నౌజహాన్, నాగలక్ష్మి, ఐసిడిఎస్ కార్యకర్తలు, కార్యదర్శులు, మహిళలు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన రైల్వేకోడూరు టిడిపి నాయకులు పంతగాని

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 2

ప్రభాతవార్త



రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ యువ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును పులివెందులలో కలిశారు. ఈ సందర్భంగా పంతగాని నరసింహప్రసాద్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతుల కోసం నీటి పరివాహక ప్రాంతాలను గుర్తించి అందరికి ఆమోదయోగ్యకరంగా ఉన్న ప్రాజెక్టులను నిర్మించిన ఘనత చంద్రబాబునాయుడికే దక్కిందని పంతగాని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్, సూర్యప్రకాష్‌నాయుడు, ఎం.అమర్, కస్తూరి దినేష్‌తో పాటు రైల్వేకోడూరు నియోజకవర్గంలోని చిట్వేలి, పుల్లంపేట, కోడూరుకు చెందిన టిడిపి అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో మరణించిన సుంకన్న కుటుంబాన్ని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి

రాజంపేట అర్బన్, ఆగస్టు 2

ప్రభాతవార్త



రాజంపేట పట్టణం ఆర్ఎస్ రోడ్డులో సోమవారం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతిచెందిన సుంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కాటంశెట్టి వెంకటయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం వద్ద సుంకన్న కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ భవన నిర్మాణ కార్మికులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా కాటంశెట్టి వెంకటయ్య మాట్లాడుతూ ఎక్కడ ప్రమాదం జరిగినా తక్షణం ప్రభుత్వం ఆర్థికసహాయం ప్రకటిస్తుందని, భవన నిర్మాణ కార్మికుడు చనిపోతే కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు.ఈ సమావేశంలో కార్మిక సంఘం నేతలు పి.శివయ్య, ఎం.షరీఫ్, డి.వెంకటసుబ్బయ్య, ఒంగోలు శ్రీను, కాయల రమణ తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్‌వెండ్ అధ్యక్షులుగా నక్కా చంద్రశేఖర్

గుర్రంకొండ, ఆగస్టు 2, ప్రభాతవార్త



సింగిల్‌వెండ్ అధ్యక్షులుగా నక్కా చంద్రశేఖర్ బుధవారం స్థానిక సింగిల్ వెండ్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం తోపాటు భాధ్యతలు స్వీకరించారు. మాజీ సింగిల్‌వెండ్ అధ్యక్షులు వెంకటశివారెడ్డికి టీచర్ పోస్టు రావడంతో ఆ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఖాళీ అయిన సింగిల్‌వెండ్ అధ్యక్షులు పదవిని ఉన్నతాధికారుల నుండీ నేడు సింగిల్‌వెండ్ అధ్యక్షులుగా నక్కా చంద్రశేఖర్, డైరెక్టర్‌లుగా ఎల్లుట్ల రెడ్డికుమార్, నీళ్ళ శ్రీనివాసులుకు ఉత్తర్వులు రావడంతో నేడు పదవీ భాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అప్పల్ల, సర్పంచ్ జమీర్ అలీఖాన్, ఎంపిటిసి ఖధీర్, హౌస్‌ఫెడ్ ఛైర్మన్ నక్కాగోపి, నాయకులు నల్లకాసుల శేకర్, లక్ష్మయ్య, నక్కా నాగరాజ, నక్కా మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించండి పీలేరును మరింత అభివృద్ధి చేస్తాం

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి



గుర్రంకొండ, ఆగస్టు 2, ప్రభాతవార్త

తనను రాబోవు ఎన్నికలలో ఆదరిస్తే పీలేరునియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం గుర్రంకొండ గ్రామంలోని చిట్టిబోయనపల్లి, ఇందిరమ్మ కాలనీ, హరిజనవాడ, ఎస్‌సి కాలనీ, పెద్దపాళెంవీధిలలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్ళుగా వైసిపి ప్రభుత్వం ఏమి అభివృద్ధి చేసింది లేదని ఆరోపించారు. రాబోవు ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ప్రభుత్వ పథకాలు ఇస్తున్నామని అంటున్నా అవి నిరుపేదలకు చేరలేదన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాయని జగదీష్, మాజీ మండల అధ్యక్షులు సాకే చిన్నప్ప, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మురళీకృష్ణ, యూనిట్ ఇన్‌ఛార్జ్ అనిల్‌కుమార్, నాయకులు నెరుసుపల్లి బయారెడ్డి, సుంకర శేకర్, చంద్ర, ప్రకాష్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండోలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు



బద్వేలు, ఆగస్టు 02 ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలోని ఎస్కెపి జూనియర్ కళాశాల సీనియర్ విద్యార్థి సుశాంత్, జ్ఞానరాజు తైక్వాండో అండర్-19 లో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బసవయ్య, పీడీ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ సుశాంత్, జ్ఞానరాజు కోచ్ వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో తైక్వాండో అండర్-19 లో ఎంపికై జాతీయ స్థాయి గేమ్‌కు ఎంపికై విఫాలో కప్పు సాధించి గోల్డ్ మెడల్‌తో పాటు బ్రాంచ్ మెడల్ సాధించడం జరిగిందన్నారు. కళాశాలలో ఎంతో మంది విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచేందుకు సిద్ధంగా ఉండడం వలన వారిని ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్తున్నామని ప్రిన్సిపాల్ బసవయ్య తెలిపారు. ఇలాంటి మెడల్స్ సాధించిన వారిని పై స్థాయికి తీసుకువెళ్ళి మరెన్నో మెడల్స్ సాధించేలా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. అధ్యాపకులు సుబ్బారావు, కృష్ణా మరియు రామచంద్ర, మరియదాసుతో పాటు ప్రిన్సిపాల్, పీడి, కోచ్ సుశాంత్, జ్ఞానరాజులను అభినందించారు.

# మహిళల సంక్షేమానికి సీఎం జగన్ కృషి

– పోషకాహారంపై వైకాపా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 2, ప్రభాతవార్త:



మహిళల సంక్షేమాభివృద్ధికి సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని మాజీ మండల అధ్యక్షులు రెడ్డయ్య, లక్ష్మీనారాయణలు పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లె సభా భవనంలో చెంచెర్లపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీ, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారి చేతుల మీదుగా గర్భిణీ, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ టేక్ హోం రేషన్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం మహిళల ఆరోగ్యం మరియు పిల్లల పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందన్నారు. అలాగే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కింద గర్భిణీ, బాలింత మహిళలకు సంబంధించిన పౌష్టికాహార రేషన్ పంపిణీ చేయడం శుభ పరిణామమన్నారు. గత ప్రభుత్వాలు మహిళా సంక్షేమానికి కృషి చేయలేదని, వైకాపా ప్రభుత్వం వచ్చాక మహిళా సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణారెడ్డి, సర్పంచ్ వెంకట నారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు అరుణాదేవి, అరుణకుమారి, కార్యకర్తలు, ఆయిషా, మల్లిక, రత్నమ్మ, సుకుమారి, శంకర్, దేవి, హెల్పర్లు స్వప్న, రెడ్డమ్మ, దొరబాబు, మహిళలు పాల్గొన్నారు.

# గర్భవతులకు పౌష్టికాహారం

దువ్వూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:



రాష్ట్ర సంక్షేమ శాఖ తరుపున గర్భవతులకు, బాలింతలకు, చిన్నారులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమం ప్రవేశపెట్టారని ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం దువ్వూరులోని అంగన్‌వాడీ కేంద్రంలో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రంలో వండిపెట్టిన ఆహారాన్ని అక్కడే భుజించే విధంగా ఉండేదన్నారు. దాని స్థానంలో ఈనెల 1వ తేదీ నుంచి గర్భవతులకు, బాలింతలకు 3 కేజీల బియ్యం, 1 కేజీ బెందిబేడలు, అర్ధ కేజీ నూనె, 5 లీటర్ల పాలు, 25 కోడిగుడ్లను ఇంటి వద్దకే అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు వరలక్ష్మి, సౌజన్య, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్‌స్కూల్ విద్యార్థులకు వరం

నందలూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త



పాఠశాల, కళాశాల స్థాయిలో మధ్యలో చదువుతూ ఆపేసిన విద్యార్థులకు ఓపెన్ స్కూల్ ఒక వరంలాంటిదని, ఆంధ్రప్రదేశ్ ఓపెన్‌స్కూల్ సొసైటి రాష్ట్ర పరిశీలకులు ఎస్.అక్బర్అలీ, ఉమ్మడి కడపజిల్లా సమన్వయకర్త కెవి సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం అన్నమయ్య జిల్లాలో పనిచేస్తున్న ఓపెన్‌స్కూల్ సమన్వయకర్తలతో నందలూరు ఏర్పాటు చేసి సమావేశ కార్యక్రమంలో వీరు పాల్గొని మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరంలో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్మీడియట్‌కు సంబంధించిన అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ఆగస్టు 31వ తేది చివరి గడువు అని తెలిపారు. ఆసక్తిన్నవారు ఓపెన్ స్కూల్లో చేరాలని తెలిపారు. ఈ సందర్భంగా ఓపెన్ స్కూల్‌కు సంబంధించిన గోడపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డిఇఒ కార్యాలయ సిబ్బంది, సుగవాసి శివప్రసాద్, నందలూరు, రాజంపేట, కోడూరు ఓపెన్‌స్కూల్ సిబ్బంది ఎస్.రౌఫ్‌బాషా, సూర్యనారాయణ, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్‌సిసి విద్యార్థులకు ముక్కా ఫౌండేషన్ వితరణ

చిట్వేలి, ఆగస్టు 2 ప్రభాతవార్త



చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్‌సిసి విద్యార్థులకు ఓబులవారిపల్లె మండలం ముక్కావారిపల్లెకు చెందిన ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ బాధ్యులు ముక్కా సాయివిశాల్‌రెడ్డి బుధవారం 50 వేల రూపాయల చెక్కును వితరణ ఇచ్చినట్లు మండల ఎన్‌సిసి బాధ్యులు పసుపుల రాజశేఖర్ తెలిపారు. చిట్వేలి, పెనగలూరు మండలాల్లో ముక్కా ఫౌండేషన్ ద్వారా నిర్వహించిన ఉచిత కంటివైద్య శిబిరంలో ఎన్‌సిసి విద్యార్థులు అందించిన సేవలను అభినందిస్తూ సహాయం అడిగిన వెంటనే ప్రోత్సాహక నగదును అందించడం గొప్ప విషయమని ప్రధానోపాధ్యాయులు పురుషోత్తమ రెడ్డి, పసుపుల రాజశేఖర్‌లు అన్నారు. ఎన్‌సిసి విద్యార్థుల వేడుక, ఉపకరణాలకు నగదు మొత్తాన్ని ఉపయోగిస్తున్నట్లు వారు తెలిపారు. సహాయం అందించిన ముక్కా విశాల్‌రెడ్డిని పాఠశాల సిబ్బంది శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌టియు కార్యదర్శి ఆదినారాయణరెడ్డి, పాఠశాల పూర్వ ఫిజికల్ డైరెక్టర్ డేవిడ్ దేవప్రసాద్, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు దుర్గరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పంపిణీ



పెండ్లిమర్రి, ఆగస్టు 2, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలంలోని పెండ్లిమర్రి గ్రామ సచివాలయంలో బుధవారం అంగన్‌వాడీ సెంటర్‌లోని గర్భిణీలకు మరియు బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్‌రాజు ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు డా.వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను బాలింతలకు, గర్భిణీలకు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ అయోడిన్ ఉప్పు వాడడం వలన గాయిటర్ గ్రంధి సమస్యలు తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, ఎంఆర్ఎల్ అంగన్‌వాడీ సూపర్‌వైజరు కల్పన, పంచాయతీ కార్యదర్శి సుదాకర్, పెండ్లిమర్రి డాక్టర్ సమీరా హాజరయ్యారు.

# ఐ సెట్‌లో సత్తా ఛాటిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 02ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల బికం ఫైనల్ ఇయర్ విద్యార్థులైన అక్షిత, చెన్ను ప్రసాద్, లోకేష్, రామచంద్ర, కార్తీక్‌లు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించి ఐసెట్-2023 రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించినందుకు కామర్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ నరేష్ అభినందనలు తెలిపి వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రకాష్‌రావు, కామర్స్ లెక్చరర్ ఎంబడి ఈశ్వరయ్య, బాబు రవిచంద్ర, వెంకటరావు, పీరయ్య, నరసింహారెడ్డి, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యానికి రక్షణ

– కిట్స్ పంపిణీలో రాయచోటి నియోజకవర్గం ఆదర్శం నిలవాలి – ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



చిన్నమండెం, ఆగస్టు 02ప్రభాతవార్త:

వైఎస్సార్ సంపూర్ణ పోషణ (టేక్ హోమ్ రేషన్) ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యానికి రక్షణ కలుగుతుందని వైఎస్సార్ సిపి రాయచోటి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. చిన్నమండెం మండల దిగువట్టివీడు గ్రామంలోని రామాపురం, ఎగువ బలిజపల్లెలో జరిగిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్స్ పంపిణీలో జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డితో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సంపూర్ణ పోషణ పతకంలో భాగంగా టేక్ హోమ్ రేషన్ పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకాల ద్వారా అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంతో పాటు గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తోందన్నారు. సంపూర్ణ పోషణ వస్తువుల పంపిణీలో రాయచోటి నియోజకవర్గం ఆదర్శంగా నిలవాలన్నారు. జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు ఆదర్శంగా పనిచేయాలన్నారు. అంగన్వాడీల బలోపేతానికి సిఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీరాములు నాయక్, ఎంపిడివో రహీం, ఎంపిటిసి నరసయ్య స్వామి, సర్పంచ్ రమణ, రాముడు, వైఎస్. రమణ, విశ్వనాథరెడ్డి, అమరనాథరెడ్డి, ఈశ్వరయ్య, మహేశ్వర, ఐసిఐ సిఐ సూపర్ వైజర్లు పనవకుమారి, సారదమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# పౌష్టికాహారం పంపిణీ

పుల్లంపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త



పుల్లంపేట మండలంలో అన్ని అంగన్వాడి సెంటర్లలో గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని వైఎస్ఆర్‌సిపి నాయకులు, అధికారులు బుధవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తహశిల్దారు కుమార్ అనంతయ్యగారిపల్లెలోని అంగన్వాడి సెంటర్‌లో పౌష్టికాహారాన్ని పంపిణీ చేయడం జరిగింది. తల్లి చేతిలో ఉన్న బిడ్డను తీసుకుని ఆ పిల్లవాడి సమాచారాన్ని ఆయన అడిగి తెలుసుకోవడం ప్రత్యేకత సంతరించుకుంది. గర్భతులు, బాలింతల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి టెక్ హోం రేషన్ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ విధంగా మండలంలోని అన్ని అంగన్వాడి సెంటర్ల ద్వారా గర్భవతులకు, బాలింతలకు ఈ పౌష్టికాహార బ్యాగులను పంపిణీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. పుల్లంపేటలో ఆ గ్రామ పంచాయతి సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, అంగన్వాడి టీచర్ లత, చెర్లోపల్లెలో వైఎస్ఆర్‌సిపి నాయకులు బ్రహ్మం, ఇంకా పలు గ్రామాల్లో నాయకుల ద్వారా ఈ పౌష్టికాహారం పంపిణీ చేయడం జరిగింది. అనంతయ్యగారిపల్లెలో జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష యాజమాన్య ఆస్తి పత్రాలను కూడా ఈ సందర్భంగా తహశిల్దారు కుమార్ లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో అనంతయ్యగారిపల్లె కుమార్, డిప్యూటి తహశిల్దారు, ఎంపిడిఒ రఘు, పుల్లంపేట సచివాలయ సెక్రటరి పెంచలయ్య, ఇంకా పలువురు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో సీసీ కెమెరాలు ధ్వంసం

దువ్వూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎడమడక గ్రామ సరిహద్దులో ఉన్న ప్రభుత్వ మద్యం షాపుకు సంబంధించిన సీసీ కెమెరాలు, కంప్యూటర్లను మద్యం మత్తులో ఒక వ్యక్తి వాటిని ధ్వంసం చేశాడు. వివరాలిలా ఉన్నాయి. ఎడమడక గ్రామానికి చెందిన కిశోర్ అనే వ్యక్తి మద్యం షాపుకు వెళ్లి రాళ్లతో దాడి చేశాడు. ఈ దాడిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను, కంప్యూటర్లు ధ్వంసమయ్యాయి. మద్యం షాపు సూపర్‌వైజరు మహ్మద్ వల్లీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దువ్వూరు పోలీసులు తెలిపారు.

# విద్యుత్‌షాక్‌తో ఏనుగు మృతి

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని దేశెట్టిపల్లె అటవీ ప్రాంతంలో విద్యుత్తుషాక్‌తో ఏనుగు మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా నీటిదాహం కోసం ఏనుగు పంట పొలాల్లోకి వచ్చిన సందర్భంలో ఆ ప్రాంత రైతు విద్యుత్తును పొలాల్లోకి జంతువులు రాకుండా ఏర్పాటు చేసిన సందర్భంలో ఏనుగు విద్యుత్తుషాక్‌తోనే మృతిచెందినట్లు బాలుపల్లె అటవీ శాఖ అధికారులు విలేకరులకు తెలిపారు. అత్యంత భారీ జంతువు అయిన ఏనుగు మృతిచెందడం బాధాకరమైన విషయమని, దీనిపై పంచనామా నిర్వహించి ఏనుగును శవపరీక్ష నిమిత్తం పరిశీలించి కననం చేయనున్నట్లు బాలుపల్లె అటవీశాఖ అధికారి, సిబ్బంది తెలిపారు.

# సిద్దవటంలో చెట్టు ఎక్కిన ఎలుగుబంటి

– అప్రమత్తమైన అటవీ పోలీస్ అధికారులు

సిద్దవటం, ఆగస్టు 2, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన సిద్దవటం, దిగువపేట ప్రధాన రహదారిపై ఉన్న ముళ్లకంప చెట్టుపై బుధవారం తెల్లవారుజామున అడవి నుంచి ఎలుగుబంటి వీధుల గుండా వచ్చి చెట్టు ఎక్కేసింది. ఆ ప్రాంతంలో ప్రయాణించే ప్రయాణికులు ఎలుగుబంటి ఎక్కడ దాడి చేస్తుందోనని కొంత గాబరా పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న సిద్దవటం అటవీశాఖ రేంజ్ అధికారి కళావతి, డిప్యూటీ రేంజ్ అధికారి ఓబులేసు, సిద్దవటం ఎస్సై తులసీ నాగప్రసాద్ చెట్టుపైన ఉన్న ఎలుగుబంటిని అడవిలకి పంపించేందుకు ప్రయత్నాలు చేశారు. ఎప్పటికీ దిగి రాకపోవడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచనలు చేశారు. ఎలుగుబంటిని తిరిగి అడవిలోకి పంపించేందుకు తిరుపతి నుంచి ప్రత్యేక టీంను పిలిపించి ఎలుగుబంటిని అడిలోకి పంపేందుకు అన్ని కోణాల్లో ప్రయత్నాలు కొనసాగించారు. రాత్రి కావడంతో ఎవరికి ఎలాంటి హానీ కలగకుండా అటవీ సిబ్బందిని పిలిపించి నిఘా ఏర్పాటు చేశారు. ఎలుగుబంటి అడవిలోకి వెళ్లే వరకు గ్రామస్థులు ఇంటికి తలుపులు వేసుకొని అటవీ పోలలీసు శాఖాధికారుల సూచనల మేరకు గ్రామస్థులందరూ జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి డాక్టర్ సత్యప్రకాష్, సిబ్బంది అరుణ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, ఎఫ్‌బీవో దీపిక పాల్గొన్నారు.

# నందలూరులో లోకోషెడ్ క్రూ కంట్రోల్ కొనసాగించాలి

కేంద్ర రైల్వేబోర్డు ఛైర్మన్‌కు మిథున్‌రెడ్డి వినతి

రాజంపేట అర్బన్, ఆగస్టు 2 ప్రభాతవార్త



130 ఏళ్ల చరిత్ర కలిగి బ్రిటీష్ హయాం నుంచి ఒక్కవెలుగు వెలిగిన నందలూరు రైల్వే కేంద్రానికి పూర్వవైభవం కొనసాగించాలని లోక్‌సభ ప్యానెల్ స్పీకర్, వైకాపా పక్ష నేత రాజంపేట ఎంపి పివి మిథున్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రైల్వేబోర్డు ఛైర్మన్ అనిల్‌కుమార్‌లహోటిని వినతిపత్రం అందజేసి పరిస్థితులను వివరించారు. నందలూరు లోకోషెడ్ కేంద్రంగా రైల్వేహబ్‌గా ఉండేదన్నారు. 600 మంది రైల్వే ఉద్యోగులు, ట్రాక్షన్ లోకోషెడ్ ఉండేదన్నారు. ఈ లోకోషెడ్‌ను పున: ప్రారంభించాలని ఛైర్మన్‌ను కోరారు. నందలూరులో రైల్వేపరంగా ఎన్నో మౌళిక వసతులు ఉన్నాయన్నారు. రైళ్లకు నీరు నింపేందుకు అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం కొండాపూర్‌లో ఉందని, నందలూరులో ఏర్పాటు చేస్తే 60 కిలోమీటర్ల దూరం తగ్గుతుందన్నారు. దీనివల్ల సమయంతో పాటు ఖర్చు తగ్గుతుందన్నారు. నందలూరు రైల్వేకి 240 ఎకరాల భూమితో పాటు గతంలో క్రూ కంట్రోల్ స్టేషన్ మంజూరైందని, అయితే ఇక్కడ ఏర్పాటు చేయకుండానే ఇతర ప్రాంతాలకు తరలించారని వినతిపత్రంలో గుర్తు చేశారు. క్రూకంట్రోల్ స్టేషన్ నందలూరుకు తిరిగి మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేగాకుండా జిడిఆర్ పాయింట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. నందలూరులో విలువైన భూములను రక్షించేందుకు మౌళిక వసతులు పరిగణలోకి తీసుకుని ఒక హబ్‌లాగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై రైల్వేబోర్డు ఛైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

# ఘనంగా టెక్‌హోం రేషన్ ప్రారంభ కార్యక్రమం

గర్భవతులకు సీమంతం ఏర్పాటు



చిట్వేలి, ఆగస్టు 2 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గర్భవతులకు, బాలింతలకు ఇచ్చే టెక్ హోం రేషన్ కార్యక్రమాన్ని బుధవారం ఐసిడిఎస్ చిట్వేలి ప్రాజెక్టు పరిధిలో ఎంపిడిఒ సభాభవనంలో ఐసిడిఎస్ సిబ్బంది ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 12 మంది గర్భవతులకు సీమంత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సిబ్బంది ఏర్పాటు చేసిన పోషక పదార్థాల స్టాళ్లను తల్లీబిడ్డలతో కూడిన రంగవల్లులను అధికారులు సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ రాజేశ్వరి మాట్లాడుతూ దేశంలోనే మన రాష్ట్ర ప్రభుత్వం వినూత్న గర్భవతులను, బాలింతల సంక్షేమం కోసం 11 రకాల పోషక పదార్థాలతో కూడిన వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్‌ను నేరుగా వారి ముఖ ఆధారిత గుర్తింపుతో అందజేసే పథకానికి జగనన్న శ్రీకారం చుట్టారన్నారు. చిట్వేలి ప్రాజెక్టు పరిధిలో 1280 మంది గర్భవతులు, బాలింతలు లబ్ది పొంది ఉన్నారన్నారు.కార్యక్రమంలో ఎంపిపి చంద్ర, వైసిపి సీనియర్ నాయకులు ఎల్‌వి మోహన్‌రెడ్డి, చిట్వేలి గ్రామ ఉపసర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ బాలు, తహశిల్దారు శిరీషా, ఎంపిడిఒ శివరాంరెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు వసుంధరమ్మ, విజయకుమారి, విశాలాక్షి, సురేఖరాణి, చిట్వేలి, పెనగలూరు మండలాల్లో అంగన్వాడి కార్యకర్తలు, లబ్దిదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అంబేద్కర్ యూత్ క్లబ్ సభ్యులకు సర్టిఫికెట్లు పంపిణీ



పోరుమామిళ్ళ, ఆగస్టు 02 ప్రభాతవార్త :

పోరుమామిళ్ళ మండల కవలకుంట్ల, కొత్రపాటిపల్లె గ్రామ పంచాయతీల నందు అంబేద్కర్ యూత్ క్లబ్‌కు సంబంధించిన సభ్యులకు ఎంపీడీవో చంద్రమౌళీశ్వర్ సర్టిఫికెట్లు మంజూరు చేశారు. బుధవారం కవలకుంట్ల, కొత్రపాటిపల్లెకు చెందిన అంబేద్కర్ యూత్ ప్రతినిధులు 10 మంది సభ్యులు చేస్తున్న మంచి కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి సర్టిఫికెట్లు మంజూరు చేశారు. సర్టిఫికెట్లు అందజేయడం చాలా ఆనందదాయకమని యూత్ నాయకులు పేర్కొన్నారు.

# ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకే చంద్రబాబు యాత్ర

టిడిపి సీనియర్ నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, ఆగస్టు 01

ప్రభాతవార్త :

ప్రజలకు వాస్తవాలు వివరించేందుకు మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాలలో యాత్రను ప్రారంభించినట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం పులివెందులలో జరిగే చంద్రబాబు సభకు సంఘీభావం తెలిపేందుకు రాయచోటి పట్టణంలోని మండిపల్లి భవన్ నుంచి అనేకమంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో బయలుదేరి వెళ్తున్నట్లు చెప్పారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో ఇరిగేషన్ ప్రాజెక్టులో నత్తనడకన సాగుతున్నాయని ఆయన తెలిపారు. రైతులకు భవిష్యత్తు ఉండాలంటే రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి అవ్వాలన్నారు. అన్ని ప్రాజెక్టులు పూర్తి కావాలంటే వచ్చే 2024 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త నాయకులు సమన్వయంతో పులివెందులలో జరిగే చంద్రబాబు సభకు వెళ్లి దిగ్విజయం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

తెలుగు తమ్ముళ్లలో తరలి వెళ్లిన ప్రసాద్ బాబు



రాయచోటి నియోజవర్గం నుంచి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు బుధవారం తెలుగు తమ్ముళ్లతో కలిసి పులివెందులలో జరిగే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభకు తరలి వెళ్లారు.

# గర్భిణి బాలింతలకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే



వైఎస్ఆర్ కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మదనపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :

గర్భిణి, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. బుధవారం పట్టణంలోని ఇందిరానగర్ అంగన్‌వాడీ కేంద్రంలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, ఆర్డీఓ ఎంఎస్.మురళీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యవంతులుగా ఉన్నప్పుడే పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. వీరి ఆరోగ్య పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. వీరికి పంపిణీ చేసే వైఎస్ఆర్ కిట్టులో కందిపప్పు, బియ్యం, కోడిగుడ్లు, పాలు, ఆయిల్, బెల్లం, అటుకులు, రాగిపిండి తదితర పోషకాలు కలిగిన ఆహార పదార్థాలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆర్డీఓ ఎంఎస్.మురళి మాట్లాడుతూ పట్టణంలో 1956మంది గర్భవతులకు, 1740మంది బాలింతలకు వైఎస్ఆర్ కిట్టు ద్వారా ప్రభుత్వం పోషకాహారాన్ని అందిస్తోందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఈ ఆహారాన్ని వారే నేరుగా తీసుకొని పౌష్టికంగా ఉండాలన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, కమీషనర్ ప్రమీల, తహశీల్దార్ మహబూబ్‌చాంద్, ఐసిడిఎస్ సిడిపిఓ సుజాతలు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసే సంపూర్ణ ఆహారాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు వసీం, కరీముల్లా, మేస్త్రీ శ్రీనివాసులు, ఆర్‌వి.శివారెడ్డి, కోఆప్షన్ సభ్యులు శారదారెడ్డి, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలింతలకు, చిన్నారులకు అంగన్వాడీలు మహోన్నత సేవలు



రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాలింతలకు, గర్భవతులకు అంగన్వాడి కేంద్రాల ద్వారా వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని అత్యంత అద్భుతంగా ఏర్పాటు చేశారని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక తహశిల్దారు కార్యాలయంలో అంగన్వాడి సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని సిడిపిఒ సౌభాగ్యమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పంజం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమాలను ఏర్పాటు చేసిన సందర్భంలో అంగన్వాడి కేంద్రం ద్వారా గర్భవతులకు, బాలింతలకు, చిన్నారులకు రేషన్ కిట్ ఇంటివద్దకే అందజేస్తున్నారని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఉపసర్పంచ్ తోట శివసాయి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో అంగన్వాడి కార్యక్రమాలు అత్యంత అద్భుతంగా ఉన్నాయని, బాలింతలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పోషక విలువల ఆహారాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా బాలింతలకు, గర్భవతులకు ఆహార విలువలను అందజేయడం లో ఆయనకు ఆయనే సాటి అని తోట శివసాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, గునిపాటి ప్రశాంతిరమేష్, మండల నాగేంద్ర, రమేష్, గ్రేడ్-1 సూపర్‌వైజర్ అనసూయమ్మ, గుణవతి, మణెమ్మ, పార్వతిదేవి, జయలక్ష్మమ్మ, సుబ్బలక్ష్మమ్మ, నిర్మల, జయనందిని, ఎస్.వెంకటరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పంజం సుకుమార్‌రెడ్డి, ఉపసర్పంచి తోట శివసాయిని పూలమాలలతో ఘనంగా

# వ్యవసాయంపై మక్కువ పెంచుకోవాలి

– మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి



జమ్మలమడుగు, ఆగస్టు 2, ప్రభాతవార్త:

పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు వ్యవసాయంపై మక్కువ పెంచుకోవాలని ముద్దనూరు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన వ్యవసాయ విస్తరణ విద్యా సంస్థ రాజేంద్రనగర్‌లో ఐదు రోజుల పాటు జరిగే శిక్షణలో భాగంగా పట్టణ ప్రాంతాల్లో వ్యవసాయాభివృద్ధి గురించి అనుబంధ శాఖల్లో పని చేస్తున్న వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారులకు విస్తరణలో మెళకువలు గురించి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ పట్టణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు మిద్దె తోటల పెంపకంపై ఆసక్తి కలిగేలా అధికారులు వారికి అవగాహన పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చిన అధికారులు పాల్గొన్నారు.